# ★ ప్రగతి పథం ★

★

సమ్మెలెందుకు, సంఘర్షణలెందుకు?
సావధానంగా సాగిపోవోయ్!
ధర్నాలెందుకు మరణాలెందుకు?
దయామయుడవై దరిచేరవోయ్!

నీది నాదని భేదంవద్దు,
నీతి-నిజాయితీ కావాలి.
అరాచకత్వం అన్యాయాన్ని,
అజమాయిషి చేసి అంతంచెయ్!

వివాదాలొద్దు విషాదాలొద్దు,
వీరోచితం కావాలోయ్!

సస్యశ్యామల దేశం మనది,
సమైక్యంగా ధరణిసాగుచేయ్!
కూడుగుడ్డకు లోటు లేనిది,
కూర్మితో కాలం గడపనోయ్!

భారతమాత ఉన్నతమైనది,
బరువు బాధ్యత మనపై వున్నది.
కర్షకసోదర, కార్మికసోదర
మమతలు పంచి నిస్వార్థులు కండి.
వీరజవాన్ వీరవిహార్
ప్రగతిపథంలో మనము, పహారాహుషార్!

—రచన: రేఖ.

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులు కాదు. —సంపాదకుడు.



# ★ చుక్కమ్మ ★

రచన:

శ్రీ రాయప్రోలు వామనమూర్తి.

"అమ్మా! పిడికెడు అన్నంతల్లీ." ఆ పిలుపు వినగానే గోడ వేపుగా తిరిగి పడుకొన్న రామారావు యిటు ప్రక్కగా తిరిగి వీధి వేపు చూసాడు. ఎండ తీక్షణంగా యుంది. రోహిణికార్తి అవడంవల్ల నిప్పులు చెరుగుతోంది. టైం చూసాడు పన్నెండున్నర కావస్తోంది.

ఏమిటి? యీ పల్లెటూళ్లలో కూడా మాధవ కబళం ఎత్తే వాళ్ళున్నారా? తను యిన్నిసార్లు మామయ్యగారి ఊరు వచ్చేనే? ఎప్పుడూ వినలేదే. ఎవరైన యీ ఊరు క్రొత్తగా వచ్చియుంటారేమో ననుకొని అటు చూడ సాగాడు.

మూడ్డానికి పాతిక ముప్పైసంవత్సరాలు వుండి యుం

డవుతుమ్మెద రెక్కల్లా నల్లని జుట్టు, కోల మొహం, చెంపక చేరడేసి కళ్ళు, కన్ను ముక్కు చక్కగా దిద్దబడి ఏ అజంతా సుందరో వాకిట్లో కొచ్చి నిలబడినట్లుంది కాని, ఎన్నాళ్ళనుంచో తైల సంస్కారం లేని జుట్టు, మాకయిక ఓపిక లేదు మాలోని సత్తంతా పోయింది అంటూ చిరిగినబట్టలు శరీరాన్ని కప్పలేక కప్పుతున్నాయి ఎన్నాళ్ళనుంచో అన్నపానాదులు చూచుండనట్టుగా ఆమె వైఖరే చెబుతోంది. యిలా ఏదో ఆమెగురించి రామారావు చదువబోతున్నాడు.

అమ్మా! పార్వతమ్మగారు పిడికెడు అన్నంతల్లీ, కళ్ళుతిరుగుతున్నాయి అంటూ మరోమారు పిల్చింది. ఆ! ఆ! నువ్వా చుక్కా వస్తున్నానుండు అంటూ గిన్నెతో ఏదో తెచ్చింది అత్తయ్య అన్నంకాబోను గిన్నెలో వేస్తూ, ఏమే చుక్కా యీమధ్య కనబడ్డమానేశావు ఎక్కడైనా పోయావా అంది అత్తయ్య.

ఎక్కడికి వెళ్ళలేదమ్మగారు. జొరంపట్టుకొని నా ప్రాణాలు తీసేస్తోంది. ఆ చెట్టుకాడే వుండిపోనానమ్మ. యీరోజున కాస్త లేవగలిగాను. యిలా తమగుమ్మం కాడికి రాగలిగాను అంటూ కాస్త ఆయాసపడుతూ చెప్పసాగింది. ఏంటో, అంతా నీఖర్మ? మీ బాబే వుంటే నీకీగతి పట్టేదా అంటూ యింట్లోకి వెళ్ళిపోయింది అత్తయ్య. మెల్లగా అడుగులో అడుగువేసుకుంటూ ఆమె అక్కడనుంచి వెళ్ళిపోయింది.

అయితే ఆమెది ఈఊరే నన్నమాట ఏదో బ్రతికి చెడిన రకంలావుంది. ఆమె గురించి కాఫీత్రాగేవేళలో అత్తయ్యను అడగాలనుకొని అలా నిద్రాదేవి వడిలోపడిపోయాడు. తనకు మెలకువ వచ్చేసరికి ఎండ తగ్గిపోయింది. టైం ఎంతైయింది చెప్మా అని వాఛీవంక చూసుకొన్నాడు. నాలుగు దాటుతోంది, లేచి గబగబలోపలికి వెళ్ళాడు.

రామం లేచావా? యిందాక కాఫీతీసుకువచ్చి రెండు సార్లు పిలచాను పలకలేదు మంచి నిద్దర్లో యున్నావని మరి పిలవక వచ్చేసాను అంటూ ఫ్లాస్కులో ఉన్న కాఫీగ్లాసులో పోసి అందిస్తూ అందిఅత్తయ్య.

చింతచెట్ల గాలి అరుగుమీదకు చల్లగా వీస్తుంటే హాయిగా నిద్రపట్టేసిందనుకో అత్తయ్యా అంటూ తువ్వాలు భుజాన వేసుకొని, సబ్బుపెట్టె చెత్తోపట్టుకొని మొహం కడుక్కోవడానికి పెరట్లోని నూతి వద్దకు వెళ్ళాడు. ఫ్రెండ్స్‌రాగ అలాతోటవేపుగా వెళ్ళిపోయాడు. ఇంటికి తిరిగొచ్చేసరికే ఏడుగంటలు కావచ్చింది.

రామం! కాళ్ళు చేతులు కడుక్కో భోజనం చేసెద్దువుగాని. కరణంగారి యింటివద్ద ఏదో పనినుందని మీ మామయ్యగారు భోజనం చేసివెళ్ళిపోయారు అంది. పరవాలేదు అత్తయ్యా అంటూ తనూభోజనానికి వచ్చి ఆకార్యక్రమం లేదనిపించాడు. పార్వతమ్మగారు కూడా పనిపాట్లు ముగించుకొని వచ్చారు.

పుచ్చపువ్వులా వెన్నెలకాస్తోంది. మచ్చలేని చంద్రుడు వంకలులేక ముచ్చటగా యున్నాడు. మామయ్య యింకా రాలేదు. మధ్యాహ్నం బాగా నిద్రపట్టడం వల్ల రామారావుకు నిద్రరావడం లేదు. అటూయిటూ దొర్లుతూ అడపాతడపా ఆ చంద్రుని వైపు చూడసాగాడు. ఒకసారిలేడిలా, మరోసారి పెద్దమ్మలా, యింకోసారి మఱ్ఱిచెట్టు, కొండల్లా కనిపిస్తున్నట్లు అనిపించసాగింది. ఇదంతా చిన్నప్పుడు అమ్మమ్మ, తాతయ్య చెప్పినపుడు కాబోలు అని నమ్మవలసిన రోజులు. యిప్పుడా విజ్ఞానం పెరిగినరోజులు చద్రుడు ఒకగోళం అని చదువుతుంటే చంద్రుడిలో పెద్దమ్మాలేదు, లేడిలేదు పెద్దపెద్ద లోయల పుట్టతప్ప ఏమిలేదు అంటూ చూసివచ్చి అమెరికావాళ్ళు చెప్పేశారు. యిలా ఏవో వూహించుకునేసరికి మధ్యాహ్నం చుక్కమ్మగురించి అత్తయ్యను అడుగుదామనుకొని మరచిపోయిన జ్ఞాపకమొచ్చి, అత్తయ్యా అత్తయ్యా అంటూ పిలవసాగాడు రామం.

చదువుకుంటున్న వాటిని వదిలేసి ఏం రామం పిలిచావా అంది పార్వతమ్మగారు. అవును అత్తయ్యా మధ్యాహ్నం మనయింటికి వచ్చిన ఆ మాధకవళం ఆవిడ ఎవరు? క్రొత్తగా ఎవరైనా యీవూరు వచ్చారా అన్నాడు.

క్రొత్తగా వచ్చిన వాళ్ళు కాదురామం ఈవూరువాళ్ళే దాందో పెద్దకథ. ఏమిటత్తయ్యా అది అంటూ తనసంశయాన్ని వ్యక్తపరిచాడు రామం.

♦ ♦ ♦

దాని పేరు చుక్కమ్మ, దాని తండ్రి ముసలయ్య మన తోపాలేరుగా వుండేవాడు. మనకు వెనుక పాటు కావలసి వచ్చినపుడు ముసలయ్యా భార్య సింహాచలం కూడ వచ్చి చేస్తుండేది. పెళ్ళై పదిసంవత్సరాలు దాటినా

వాళ్ళకు సంతానం కలుగలేదు. సంతానం గురించి దిగులుపడుతూయుండేవారు. ఏ చిన్న నలుసైనా యింట్లో తిరుగుతూయుంటే సరదాకదా? దానికై వాళ్ళు మొక్కని దైవం అంటూ లేదు. ఎరుకలసాని వచ్చినా, ఏ కొండ దొరవచ్చినా, ఏ చిలకజోస్యం వచ్చినా వాళ్ళు చేతులు చూపించుకోనట్టి రోజు లేదు. ఏదో చిన్న నలుసు మాయింటతిరిగే భాగ్యం ఉందనే నమ్మకంకూడా పోయేది ఒకోసారి. కాని మనసు మాత్రం ఫరవాలేదంటూ ఓ మూల శుభం పలుకుతూయుండేది.

ఏ దేవుడు వార్ని చల్లగా చూసాడో కాని సింహాచలం కలతప్పింది. ఆమాట సింహాచలం చెపుతూపొంగిపోయింది. ఓ రోజు, ముసలయ్య కూడా అమ్మా మీ పాలేరుది అంటూ చెప్పడానికి సిగ్గుపడుతూ...ఆగిపోయాడు. అపుడు ముసలయ్యా నిన్నే సింహాచలం అంతా చెప్పింది. నీవు తండ్రివి కాబోతున్నావట అన్నారు మీ మామయ్య కూడ. అంతా ఆ పరమేశునిదయ బాబు అన్నాడు.

అలా నెలలు రోజుల్లా గడచిపోయాయి. సింహాచలానికి పురిటి సమయం వచ్చింది. చుట్టుపక్కల వారి సాయంతో ఆ ముంతెడునీళ్ళుపోసారు. ఆడపిల్ల కలిగింది. ఆ పిల్లను చూస్తూ ఆతల్లి ఎంతగానో మురిసిపోయేది. కాని వారిఎడ విధి చిన్నచూపు చూసింది హఠాత్తుగా ఓరోజు వాతం వచ్చి సింహాచలం కన్నుమూసింది ఆరోజుల పిల్లను ముసలయ్య ఇరుగమ్మల, పొరుగమ్మల సాయంతో ముసలయ్య పెంచ సాగాడు. ఎప్పుడూ తండ్రివెనకా తలతిరుగుతూ మనయింటికి వచ్చేది.

నీకు జ్ఞాపకం వుందో లేదో కాని, నీతోను, వేణుతోను, లక్ష్మితోను ఆడుకుంటూ అన్నయ్యా-అక్కా బావ అంటూ పిలుస్తూ వుండేది ఎప్పుడూ. అవునత్తయ్యా! ఇప్పుడేజ్ఞాపకం వస్తోంది. నల్లగా, బొద్దుగా ఉంగరాలు తిరిగిన తలతో ఆపిల్ల ఉండేది అవును ఆపిల్లమాతో ఆడేదికూడాను. బావకు, లక్ష్మికి, నాకు ఆపిల్లను చూడగానే జాలి వేసేది మేం ఏంతింటున్నా పిలచి పెట్టేవాళ్ళం. ఆపిల్లే యీ చుక్కమ్మన్నమాట.

అవును! యీ చుక్కమ్మే ఆపిల్ల మనవూరి. వారందరు ఢిల్లీ, లక్నో వంటి ప్రదేశాలకు కూలికోసమని పోతున్నారు, ముసలయ్య కూడా ఆపిల్లను తీసుకొని వెళ్ళిపోయాడు. పది పన్నెండు సంవత్సరాలకు పైగా అంచంట ఉండిపోయాడు. చుక్కమ్మకూడా పరికిణీల వయస్సులో నుంచి పైటల వయస్సులోకి ఓరోజు అడుగు పెట్టింది. ముసలయ్య వార్ధక్యం వల్ల పనులు చేయలేక, చుక్కమ్మను ఓ అయ్యచేతిలో పెట్టేసి తండ్రిగా తన బాధ్యత తీర్చుకుందామని చుక్కమ్మను తీసుకొని మన ఊరు వచ్చేశాడు.

మన ఊరు ప్రెసిడెంటు దగ్గరపాలేరుగా చేరాడు. నల్లరూపైనా చుక్కమ్మ చాల అందంగా వుండేది. కాలమొస్తే కురూపైనా అందంగా వుంటుందికదా? కూతుర్ని ఏపనికి పంపకుండా ముసలయ్య గారాబంగా పెంచసాగాడు. మన ప్రెసిడెంట్ కొడుకు నాగరాజు లేడు వాడు పరమ రౌడీవెధవ, దుర్మార్గుడు కూడాను. వాడుచూసిన పామును కన్నాన పోనిచ్చేవాడుకాడు. తండ్రి ఎంత మంచి వాడో వాడు అంత చెండాలుడు. తనలాంటి వాళ్ళను ఓపది మందిని వెనకవేసుకు తిరుగుతూవుండేవాడు ఎప్పుడూ. త్రాగుళ్ళతో తందనాలు ఆడుతూయుండేవాళ్ళు. ఓ రోజు చుక్కమ్మ నాగరాజు కంటపడటం జరిగింది.

ఓరే ఆ పిల్లది ఏఊరురా అని అడిగాడు తాగినమైకంతో నాగరాజు. అదేటి గురూ మనముసలయ్య కూతురు మీకు తెలేదేమిటి మన ముసలయ్య కూతురా? యింత అందమైన చిలకను వూళ్ళోపెట్టుకొని పట్నంపోయే దెందుకు ఆ చిలకనుపట్టి అప్పచెప్పాలి.

చుక్కమ్మ లాకాయిలో కాయిదికాదు నిప్పులాటి మనిషి, ఎవర్నీ కన్నెత్తిచూడదైనా చూడదెప్పుడు గురూ! ఒరే! అదేంకుదరదు నేనే ఆముసలయ్యను అడిగేస్తాను అన్నాడు నాగరాజు.

పొలంలో పనిచేసుకుంటున్న ముసలయ్య దగ్గరకు వచ్చి ముసలయ్యా అంటూపిలచాడు నాగరాజు. ఏం చినబాబుగారు! నావల్ల ఏదైనా పనికావాలా బాబు? అవును ముసలయ్యా. అదేంపని బాబు త్వరగా చెప్పండి అంటూ చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు ముసలయ్య.

ఆచక్కని చుక్క నాసరసను చేరాలి? ఏంటి బాబు మీరనేది. ఎవరా చక్కని చుక్క ఎవరో అయితే నీతో ఎందుకు చెపుతాను? మీ చుక్కమ్మే. బాబు? చినబాబుగారు! ఏంటి మీరనేది? లేదు ముసలయ్య నిజమేచెబుతున్నాను. నామాటకు తిరుగులేదు.

కూటికి పేదైనా కులానికి పేదకాము బాబు మీరు పంచభక్ష్య పరమాన్నాలు తినొచ్చు. మేం గంజినీళ్ళు త్రాగొచ్చు మీరు అంతస్థుల్లో హంసతూలికా తల్పాలపై పడుకోవచ్చు. మేం ఏపూరి గుడిసెల్లోనో, చెట్ల నీడల్లోనో పడుకోవచ్చు మాకు మానాభిమానా లున్నాయి బాబు, మీ చేతి క్రింద పనిచేస్తే చెయొచ్చు. కాని! మేం అలాటోళ్ళము కాము కాస్త తెలుసుకొని ఏదైనా అనాలి బాబు.

ఆమాటకు నాగరాజు మత్తు ఒక్కసారి విరిగింది. ముసలయ్యా యీనాటివరకు నామాటకు ఎదురు చెప్పిన వాళ్ళు లేరు! నా కన్నుపడ్డయిళ్ళు తప్పించుకొన్న వారులేరు! ఎందుకు ఉబుసు పోకమాటలు? సిరిగా నా దారికి మళ్ళావా సరేసరి లేదా?

ఏం చేస్తారు బాబు? పదే పదేసార్లు బెదిరిస్తున్నారు. మళ్ళీ ఆమాటన్నారో ఊగిపోతూ ఆవేశంగా అన్నాడు ముసలయ్య.

ఛీ! ఎంగిలి మెతుకులు తనేవెధవా? నీవుమాట్లాడేవాడవా? రేపు యీపాటికి నాదారికి వచ్చావా సరే సరి లేదా అటుపై అంటూ గబగబ అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు నాగరాజు.

ఆ రోజు యింటికి వెళ్ళాడే కాని ముసలయ్య మనస్సు మనసులో లేదు. తండ్రిదిగులుగా వుండడం చుక్కమ్మ పసి కట్టింది రెండు మూడు సార్లు దాని విషయమై కదిపింది ఏమి సమాధానం చెప్పలేదు యీవేళ నాకంట్లో ఏమీ బాగులేదమ్మా! నేను అన్నంతినను సుష్ఠ్యతి నేసేయమ్మ అని అలా మంచంమీద వాలిపోయాడు ఎంతగానో కుమిలి పోసాగాడు పైకి చెప్పలేని బాధ ఎవరితో చెప్పినా అయ్యోఅనే వారేగాని నీకేం పరవాలేదు మేం ఉన్నాం అన్నవారు ఒక్కరూలేరు. ఆ నాగరాజుగాడి పేరుచెపితే సేచాలు పిల్లులైపోతారు గూడెంప్రజలు అలాటివారు ఎదురేం నిలుస్తారు. నూతిలో ఉరకమన్నా ఉరుకుతామంటారుగాని ఆనాగరాజు గాడితో విరోధపడమంటూరు. ఏం చేయడానికి ముసలయ్యకు పాలుపోక ఎంతో రాత్రివరకు ఆ సమస్యతో కుస్తీపట్టాడు

హృదయపూర్వకమైన
దీపావళి
అభినందనలు

LVB

ది లక్ష్మీవిలాస్ బ్యాంక్ లిమిటెడ్
రెజిస్టర్డ్ ఆఫీసు:- కరూర్-639 001.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు :-15, కెథిడ్రల్ రోడ్డు - మదరాసు - 600 086.

డి. వర్తమానన్,
ఛేర్‌మన్.

మని ఆళ్లై,
జనరల్ మేనేజర్.

సోఫా జంకాళాలు, మడత జంకాళాలు, ఈజీ ఛేర్ గుడ్డలు, టవల్స్ వీటన్నిటినీ మేము తయారిస్తున్నాము. మా కంపెనికి ప్రతినిధిగా నుండగోరేవారు ఈ దిగువ విలాసమునకు వ్రాయ గోరుచున్నాము.

Estd.: 1940 Phone No.: 244

THE GANESH INDUSTRIALS

Bhavani - 628 801

ఏదీ తేలక నిద్రాదేవి ఒడిలో పడిపోయాడు. చుక్కమ్మ లేచి యిల్లు ఊడుస్తున్న చప్పుడికి తెలివివచ్చింది. ఎదురుగా నున్నదేవునకు దండంపెడుతూ స్వామి! యిక యీవూరికి మాకు ఋణం తీరిపోతోంది యీ రాక్షసుడి మధ్య నిలవలేం బాబు ఎక్కడికైనా దూరంగా పోతాం బాబు చల్లగా మమ్మల్ని చూడు బాబు అనుకుంటూ నిద్రమంచంనుండి లేచాడు.

అమ్మా! యీవేళ పెందరాళే వండెయ్యమ్మ? కోడిపిల్లల్ని, మేకను సంతకు పట్టుకువెళ్ళాలి ఎంతో ప్రాణప్రదంగా పెంచుకొనే వాటిని తండ్రి ఎందుకు అమ్మేస్తానంటున్నాడో చుక్కమ్మకు ఏమిబోధపడలేదు తండ్రికి భోజనం పెట్టి తను మరోగిన్నెలో పెట్టి తినసాగింది. అమ్మా! నువ్వుకూడా సంతకురా ఇద్దరం వెళ్ళి వచ్చేద్దాం అన్నాడు.

నిన్న రాత్రినుండి తండ్రి అలా ఎందుకున్నాడో చుక్కమ్మకేమీ పాయిపోలేదు. ఎప్పుడైనా సరదాగా వస్తానన్నాఅన్నా ఎందుకమ్మా అనే తన తండ్రే యిలా రమ్మంటున్నాడంటే కారణమేదో అయి వుంటుంది. గబగబముస్తాబై తండ్రి వెంటబయలుదేరి వెళ్ళింది.

నాగరాజుకు రాత్రంతా సరిగా నిద్రపట్టలేదు. యింతవరకు తనకు ఎదురు చెప్పేవాడు లేడనుకొనేవాడు కాని ఈనాటికి ముసలయ్య ఒకడు కనబడ్డాడు. తనమాట కాదన్నాడు, సరికదా నీతులుకూడా చెప్పబోయాడు ముసలివెదవకు ఎంతపొగరు? పులినోట్లో బుర్ర పెడుతున్నాడు. నాగరాజుమాటకు, నాగుపాము కాటుకు తిరుగులేదని తెలియదు కాబోసు ముసలిపీనుగ యింకా బ్రతికి బయట పడదామనుకొన్నాడు కాబోలు? ఎప్పుడు యింకా తెల్లవారుతుంది, తనస్నేహితులందర్ని ఎప్పుడు కలుద్దాం? ఈ రాత్రప్పుడైతే తప్పత్రాగి ఏమూల పడుంటారో అనుకుంటు నిషాలో పడిపోయాడు.

నాగరాజు స్నేహితులతో నిన్న జరిగిన సంగతంతా వివరంగా చెప్పాడు. ఆబాధను చూసి నాగరాజు హృదయం ఎంతగా దెబ్బతిన్నది మిత్రబృందం యిట్టెపసిగట్టేసింది. ఏం చేయమంటావు గురు అన్నారు సహాధ్యాయులు. ఏంచేయమంటారని అడగడానికా మీకు చెప్పింది. ఆ చుక్క హక్కన చేర్చాలి ఒకవేళ ముసలయ్య మనసు మార్చుకోకుండా అడ్డుతగిలాడా వెంటనే అడ్డుతొలగించండి కళ్ళెఱ్ఱచేస్తూ చెప్పాడు.

గూడెనమంతా చూసాలు. తండ్రి కూతుళ్ళ జాడ కనిపించలేదు. ఎక్కడికైనా వెళ్ళిపోయారేమోనని అనుకొన్నారు, అలా ఆరాతీసే సరికి సంతకు వెళ్ళినట్లుగా తెలిసింది. యిదే మంచి అదననుకొని త్రోవపక్కగా మాటువేసి కూర్చున్నారు. కనుచూపు మేరదూరంలో వస్తున్న తండ్రికూతుళ్ళ కనిపించారు దగ్గరవుతున్న చుక్కమ్మను చూస్తూండే సరికి ఏ అజంతా సుందరో యిటు వచ్చేస్తోందా? అని అనిపించసాగింది. దగ్గరకు రాగానే దభీమని ముసలయ్య నెత్తిమీద ఓదెబ్బ పడింది అమ్మాఅంటు ముసలయ్య నేలకొరిగిపోయాడు చుక్కమ్మను కారెక్కించుకొని పట్నం వెళ్ళిపోయాడు నాగరాజు.

దారిని వచ్చిపోయేవాళ్ళు నెత్తురుడుగులో యున్న ముసలయ్యను తీసుకువచ్చి ఊళ్ళోపడేశారు. మందులు, మాకులు వేసికట్లు కట్ట సాగారు బలమైన దెబ్బ అవడం వల్ల ఏదో చెబుదామనుకొన్నా చెప్పడానికి నోటమాట

రాక కన్నీళ్ళు కార్చుకుంటు ఓరోజున ముసలయ్య యీలోకం వదలివెళ్ళిపోయాడు.

పట్నంలో ఓయిల్లు అద్దెకుతీసి, చుక్కమ్మను తన మోజుతీరేదాకా యుంచుకొని నాగరాజు వదలివెళ్ళిపోయాడు. చేతిలో చిల్లుగవ్వ లేని చుక్కమ్మ ఆ పట్నంలో బ్రతకడం కష్టమనిపించింది ఏదైనా పనైనా చూసి చేసుకొందామనుకొంది ఏవూరూ ఆవూరు చూడక పోవడంవల్ల క్రొత్తగావుంది. బిక్కు బిక్కుమంటు బయలుదేరింది అంతా క్రొత్త అవడం వల్ల ఎవర్ని అడగడానికి పాలుపోలేదు, అలాఎంత సేపు ఎన్ని వీధులుతిరిగిందో తనకే తెలియదు ఎక్కడో ఏడిరుకుల్లో దాచిన బెల్లాన్ని చీమలు పసిగట్టేసినట్లు, వీరు యీవూరుకు క్రొత్త సరుకు అంటు యిట్టె పసిగట్టేస్తుంటారు కొందరు. అట్టివారిలో సుందరమ్మ ఒకర్తె.

సుందరమ్మంటే ఆవీధికే కాదు కాదు ఆ పేటకే మంచి పేరున్నవ్యక్తి. ఏరిక్షావాడికైనా సుందరమ్మ పేరంటే తెలియనివాడు వుండడు వాళ్ళకు, ఆమెకు ఏవో సంబంధాలుంటాయట. ఏ మగపురుగైనా ఏవీధిలోవుంటుందని అంటె రిక్షావాళ్ళు తిన్నగా సుందరమ్మయింటికే తీసుకొచ్చేస్తారు. రిక్షావాళ్ళకు బాగముట్ట చెపుదూయుంటుందట అటువంటి మహాయిల్లాలు పదికాలాలుపాటు ఉంటే తిండికీ, గుడ్డకు ఏరోజూ లోటువుండదురా అని రిక్షావాళ్ళు అనుకుంటు వుంటారట అటువంటి సుందరమ్మ కంట చక్కని చుక్కైన చుక్కమ్మ పడింది.

ఈచిలక ఈఊరికి క్రొత్తలావుంది వలవేసి ఎలాగైనా తన నేర్పరితనంతో పట్టాలనుకొంది. ఆప్యాయిత ఒలకబోస్తున్నట్లు అమ్మా ఎవరుకావాలి నీకీ ఊరుక్రొత్తలావుంది ఎండలో ఎంత సేపటినుంచి తిరుగుతున్నావో నీ మొహం ఎలా కంద గడ్డలా అయిపోయిందో అంటు పలకరించసాగింది సుందరమ్మ ఆపలుకరింపుకి చుక్కమ్మ ఎంతగానో పొంగిపోయింది తను అంత సేపటి నుంచి అలా తిరుగుచున్నా యిలా అడిగిన పాపానపోయినవారు లేరు తనగురించి ఏవేవో అడుగుతూ యుంటే ఒక్కటితుచ తప్పకుండా చెప్పసాగింది చుక్కమ్మ.

మా అమ్మాఅన్ని కష్టాలుపడ్డావా? అంటు ఐస్‌లా ఉన్న చల్లని నీళ్ళు యిచ్చేసరికి చుక్కమ్మ అవిత్రాగి మరీ ఐస్‌లా కరగిపోయింది. నాకు ఎవరూలేరమ్మ నీలాటి కూతురు నాకుందేది విధి చూడలేక నా నుండి దూరం చేనాడు. అంటు కట్టుకథలు చెపుతూవుంటే నిజంకాబోలనుకోసాగింది చుక్కమ్మ. ఏమి అనుకోక పోతే నీతో మాట చెప్పాలి ఏమిటమ్మా అది అంటు అడిగింది చుక్కమ్మ నీకా ఎవరూలేరు, నాకు ఎవరూలేరు నిన్ను చూస్తే మాఅమ్మాయిని జూసినట్లుంది, పాతవన్నీ జ్ఞాపకమొస్తున్నాయి, నువ్వు ఉండిపోతే నాకూతురుగా చూసుకుంటానమ్మ అంటు చుక్కమ్మ చెప్పే సమాధానం కోసం ఏదురు చూడసాగింది సుందరమ్మ.

ఏమైనా యిలాంటి పట్నంలో ఒంటరిగా నుండేకంటే తోడుగావుంటేనే మంచిది దాంట్లోను ఆడతోడాయె తనకు తల్లినిగాని, తల్లి ఆప్యాయత గాని తెలియనే తెలియదు తనకు తల్లిని తెలియకపోయినా తల్లిగా లాలనగా మాట్లాడే ఆమెను చూడగానే భగవంతుడు తనకు యిలా ఏదో అండచూపెట్టాడు కాబోలు ననుకొని అలాగే నమ్మా! తల్లివంటి నీ అండదొరకుతూ ఉంటే కాదనగలనా అంటు అనేసింది చుక్కమ్మ అంత తొందరగా యిలా తన పాచిక పారినందుకు మనసులో ఎంతగానో ఆనందించ సాగింది సుందరమ్మ.

తనునడిపే మహిళాహోం (పైకి మాత్రం) నిజంగా అది కానేకాదు వ్యభిచారగృహానికి మరోచక్కని చిలక దొరికినందున ఆమె ఆనందానికి అవధులు లేవు ఆపెద్ద యింటిలో జరిగే కార్య కలాపాలు కొన్నాళ్ళ పాటు చుక్కమ్మకు తెలియకుండా కట్టుదిట్టంచేసింది తనపై చూపే ఆదరానికి, ఆప్యాయతకు చుక్కమ్మ ఎంతగానో ఆనందించేది ఆయింటిలో ఏలోటులేకుండా గడచిపోతోంది, నిజంగా ఏకన్నతల్లికూడా యింత ప్రేమగా చూడదనుకొంటూను అంతా ఏ పూర్వజన్మ సుకృతమో తనను యిలా సుఖపడమని వ్రాసి ఉంది కాబోలునని మనసులో ఎన్నోమార్లు అనుకోసాగింది.

తనను చక్కగా ముస్తాబుచేసి ఓ రోజు గదిలోకిపంపిస్తూ తనతో సుందరమ్మ అంటుంటె ఆమెనా తనతో యిలా అంటోంది? ఆమాటలు విన్న చుక్కమ్మ తనను ఎవరో కొండమీంచి లోయలోకి త్రోస్తున్నట్లనిపించింది కాళ్ళ క్రింద భూమి ఒక్కసారి కంపించినట్లయింది ఏమిటి వైపరీత్యం తను? యిన్నాళ్ళు సుందరమ్మను పయోముఖ విషకుంభమని, నివురుగప్పిన నిప్పని అనుకోలేదు, నిజంగా తల్లిలాంటిదే అని అనుకొంది గాని యిలాటిదని ఎప్పుడూ అనుకోలేదు ఒక్క ఉచ్చులో నుండి

# - డిటెక్టివ్ -

* రచన: శ్రీ కె. పవన్‌కుమార్ *

★

"అలా చూస్తున్నవేమిట్రా? యిన్ని డిటెక్టివ్ కథలుచదివి, యింకా ఒక డిటెక్టివ్ కథనైనా వ్రాయలేదేమిట్రా?" అని హెచ్చరించాడు చిన్ననాటి స్నేహితుడు గిరి.

అలా అన్న గిరిని ఏమనాలో తోచటంలేదు కుమార్‌కు. గబగబా గిరి వద్దనుండి యింటికి వచ్చి కాసిన్ని మంచినీళ్ళు త్రాగి. "ఓ మాంచి కథ వ్రాసి ఆంధ్ర పాఠక లోకంలో తన పేరు మారు మ్రోగించాలి" అని అనుకుంటున్న కుమార్, భోజనం చేసి, ఓ నాలుగు కాగితాలు, కలం తీసుకొని కుర్చీమీద వాలాడు.

అప్పటికి రాత్రి ఎనిమిది గంటలవుతుంది.

"హత్యగురించి వ్రాస్తామా?"

"హత్య నే నెప్పుడు చేయలేదే?" కనీసం "చూడనైనా చూడ్లేదే!"

ఎలాగైనా, "డిటెక్టివ్ కథ మంచి పకడ్ బందిగా రాయాలి! డిటెక్టివ్ పేరు ఖ్యాటి ఫుల్‌ది పెట్టాలి. హంతకుడు గట్టివాడుగా ఉండాలి. కథలోని సస్పెన్సు యిడ్లీలో నెయ్యి జారినట్లుండాలి. సన్నివేశాలు యిటుకల్లా పేర్చాల" అని ఆలోచిస్తున్న కుమార్, గొప్ప గొప్పరచయితలు వ్రాసిన డిటెక్టివ్ కథల్ని వెతికాడు.

ఆ కథల్లో Mr. డాగ్, Mr. ఫాక్స్ తప్ప వేరే పేర్లు లేవు. ఈ గౌరవం తెలుగు వారికి దక్కిద్దామని కుమార్ ఉద్దేశ్యం.

"దామోధర్ హత్య" అందామా?

అతను సాక్షాత్తు బావగారే. ఈ సంగతి తెలిస్తే, నామీద కథ వ్రాశాడని కోర్టులో కేసు పెడితే.

పోనీ——

"రాజేశ్వర్ శవం" అందామా?

నా ప్రియమిత్రుడే, ఎముకలు విరగ్గొడతాడు.

"శవం" అని చివరనున్న పుస్తకాలు చాల అమ్ముడు పోయాయి. అందుకని చివరకు "శవం" అని వ్రాయటానికి నిశ్చయించుకున్నాడు కుమార్. యిప్పుడిక కథ వ్రాయాలి. ఏలా మొదలు పెట్టాలి అనేదే సమస్య!

ఛీ! ఛీ! ఇన్ని చిక్కులు! పాత కథలు కొరకు వెతికితే, చివరకు "శంకర్ శవం" అనే కథ దొరికింది. అందులో భార్యను ఎవరో

---

తప్పించుకొని బయటకు వస్తే మరో ఉచ్చులో పడవలసి వచ్చిందే అని తన నిస్సహాయతకు ఎంతగానో దుఃఖించ సాగింది.

సుందరమ్మ పన్నిన ఉచ్చులోనుండి తప్పించుకోవ డానికి సాలె గూటులో పడ్డ ఈగలా అయింది చుక్కమ్మ పని తనజీవితం యిలా రాసివుంది కాబోలు, యిక యిక్కడ తన జీవితం వడ్డించిన విస్తరిలాంటిది అనుకుంటు కుమిలి కుమిలి ఏడ్వసాగింది ఓరోజు ఆ గూటినుంచి తప్పించుకొని పారిపోయి తన పాప జీవితాన్ని నదిలో దూకి అంతం చేసుకొందామని ప్రయత్నిస్తుండగా అటుగా వస్తున్న మనఊరువాడు చూసి చుక్కమ్మను గుర్తుపట్టి ఆ అఘాయిత్యం నుండి రక్షించి మనఊరు తీసుకు వచ్చి పడేశాడు. ఓరోజు బోరుబోలున ఏడుస్తు చుక్కమ్మ యిదంతా చెప్పింది, అదీ! చుక్కమ్మ జీవితం రామూ?

అలాగా పాపం అంటు చెమ్మగిల్లిన కళ్ళను ఒత్తుకుంటు అటుగా తిరిగి పడుకొన్నాడు రామం.